క్లుప్తంగా

రోహిణ్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్



అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రోహిణ్ రెడ్డిని పేరును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ప్రస్తుతం రోహిన్ రెడ్డి ఖైరతాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శుక్రవారం కాంగ్రెస్ ప్రకటించిన రెండో జాబితాలో అంబర్‌పేట నుంచి రోహిణ్ పేరు ఉంది.

29న ఉచిత వైద్య శిబిరం

కాచిగూడ: డాక్టర్ ఆదుకియాస్ ఫిజియోథెరపీ క్లినిక్‌లో ఈ నెల 29న (ఆదివారం) యశోద హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్డియాలజీ, ఆర్థోపెడిక్ వైద్య సేవలతో పాటు బీపీ, షుగర్, జీఆర్‌బీఎస్, ఈసీజీ, 2డి ఎకో తదితర వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9967031943, 9063888014 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు.

నేడు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

అంబర్‌పేట్: నేడు తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు రూబీ స్టీవెన్ సన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమకారుల ఆకాంక్షలను నేరవేర్చుకునే అంశాలపై చర్చిస్తామన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ఎల్‌బీ నగర్ కామినేని ఆసుపత్రి సమీపంలోని ఎస్‌కే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు ఉంటుందన్నారు.

ఉద్యోగ,ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

కాచిగూడ: యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, జీవన నైపుణ్యం, బ్యూటీషియన్, టైలరింగ్, మెహిందీ తదితర కోర్సులలో 3 నెలల పాటు సికింద్రాబాద్‌లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్ చదివిన విద్యార్థులు అర్హులన్నారు. వివరాలకు 8790361631 నెంబరుకు ఫోన్ చేయవచ్చు.

ముంపు సమస్య పరిష్కరించాలి



అరుంధతినగర్‌లో పర్యటిస్తున్న బీఎస్పీ నేతలు నరేందర్ తదితరులు

చిక్కడపల్లి : హుస్సేన్‌సాగర్ నాలా ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ పోచగారి నరేందర్ డిమాండ్ చేశారు. ముషీరాబాద్‌లో బీఎస్పీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్‌లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను బీఎస్పీ నేతలకు వివరించారు. పార్టీ నేతలు అబ్రహార్ హుస్సేన్, విశ్వచారి, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనతోనే మానసిక ప్రశాంతత

ముషీరాబాద్: నేటి యాంత్రిక యుగంలో ఆధ్యాత్మిక భావనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ మహంకాళీ దేవాలయం వదద్ద అమ్మవారి ఒడి బియ్యంతో ఆలయ కమిటీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ముఠా గోపాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వై.శ్రీనివాస్‌రావు, ఆలయ కమిటి ఎక్స్‌ఫిషియో మెంబర్ వై.చంద్రమౌళి, పార్టీ నాయకులు రెబ్బరామారావు, ముచ్చకుర్తి ప్రభాకర్, ఆర్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్న వైద్యాధికారి దీప్తి ప్రియాంకా

ముషీరాబాద్: గర్భిణులు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దీప్తి ప్రియాంక అన్నారు. శుక్రవారం ఆసుపత్రిలో 36 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఆసుపత్రి పిహెచ్ఎస్ భాగ్యలక్ష్మి, నర్సులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట... అభివృద్ధిలో నెంబర్ వన్

● అంబర్‌పేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు మంగళ హారతులు ఇచ్చి నుదుట తిలకం దిద్దుతున్న మహిళలు



నల్లకుంట: గడిచిన ఐదేళ్లలో అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలిచిందని, అర్హులైన అన్ని వర్గాల పేదలకు సంక్షేమ ఫలాలు అందించామని బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్, గోల్నాక మార్కెట్, భాగ్యనగర్ బస్తీ, కార్ఖాన గల్లీ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే కాలేరు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలలో మహిళలు ఆయనకు మంగళ హారతులు ఇస్తూ నుదుట తిలకందిద్ది ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో యావత్ తెలంగాణ అభివృద్ధి చెందుతోందన్నారు. పేద బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అందుతున్నాయని చెప్పారు. బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తే ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలను యథాతథంగా కొనసాగిస్తుందన్నారు. నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధిని చూసి తనకు ఓటేసి భారీ మోజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచార పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా నిలిచిపోతారు

ముషీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్



ఎమ్మెల్యే ముఠాగోపాల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కుమ్మరి యువజనసంఘం ప్రతినిధులు

కవాడిగూడ: సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలు కులసంఘాల నాయకులు, యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ అన్నారు. కుమ్మరి యువజన సంఘం అధ్యక్షుడు ఎస్ శ్రీరాములు, ఎస్ ఆనంద్, వినోద్‌ల ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. గత 10 సంవత్సరాలలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మూడవ సారి బీఆర్ఎస్ విజయం సాధించి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కవాడిగూడ డివిజన్‌లోని కుమ్మరి యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సమక్షంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముఠాగోపాల్ మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ముషీరాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషిచేసినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రెండవసారి ముషీరాబాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జైసింహా, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వల్లాల శ్యామ్‌యాదవ్, ఎన్‌డి సాయికృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క



కవాడిగూడ డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క, అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్

కవాడిగూడ: బీఆర్ఎస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి రావడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మందడి అంజన్‌కుమార్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే సీతక్క ఓటర్లకు పిలుపునిచ్చారు. అంతకు ముందు కవాడిగూడ వైస్రాయ్ హోటల్ చౌరస్తాలో ఉన్న ముదిగొండ శంకరారాధ్య మఠం నుంచి ఎన్నికల ప్రచారాన్ని అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ ప్రారంభించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవాడిగూడ డివిజన్‌లోని కొత్తబజార్ మజీద్‌గల్లీ, ముగ్గుబస్తీ, సింగాడికుంట తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

బీజేపీ టికెట్ ముదిరాజ్‌లకు కేటాయించాలి

కవాడిగూడ: ముషీరాబాద్ నియోజకవర్గంలో ముదిరాజ్‌లు 40 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని బీజేపీ అధిష్టానం ముదిరాజ్ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వ్యవస్థాపక చైర్మన్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. శ్రీనివాస్ ముదిరాజ్ బీజేపీ పార్టీ అధిష్టానాన్ని కోరారు. శుక్రవారం కవాడిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గంలో అనేక సంవత్సరాలుగా ముదిరాజ్‌లు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ పోటీ చేయకపోతే తప్పనిసరిగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన తనకు సీటు కేటాయించాలని డి. శ్రీనివాస్ ముదిరాజ్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి చేసే వారిని ఆదరించండి

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



బీజేపీ నేతలను బీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అంబర్‌పేట్: అభివృద్ధి చేసిన నాయకుడిని అదరించాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. గురువారం రాత్రి బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో బీజేపీ నుంచి పలువురు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బాగ్ అంబర్‌పేట కార్పోరేటర్‌లు బి.పద్మా వెంకట్‌రెడ్డి, విజయకుమార్‌గౌడ్‌లతో కలిసి బీజేపీ కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో అంబర్‌పేట్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. ఇంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీ తరపున అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ఎమ్మెల్యే కృషి చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బి.వెంకట్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్

జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రోనాల్డ్ రాస్

కవాడిగూడ: ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ పేర్కొన్నారు. శుక్రవారం దోమలగూడలోని ఏవీ కళాశాలలో ముషీరాబాద్ నియోజకవర్గ పీవో, ఏపీవో పోలింగ్ సిబ్బందికి ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది శిక్షణ తరగతులను ఆషామాషీగా తీసుకోకుండా సీరియస్‌గా తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ డే సందర్భంగా పీవోలు తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతలపై వివరించి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశానికి, విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిన నేపథ్యంలో పీవో బుక్‌లో పొందుపరిచిన నియమావళి ప్రకారంగా విధులు నిర్వహించాలన్నారు. పొలిటికల్ ఏజెంట్ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పీవో అధికారులదే అని తెలిపారు. పీఓ పురుష అధికారిని నియమిస్తే ఏపీవోగా మహిళా అధికారిని, పీవోగా మహిళా అధికారిని నియమిస్తే ఏపీవోగా పురుష అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముషీరాబాద్ రిటర్నింగ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరుల మద్దతు కోరిన ఎమ్మెల్యే



ముషీరాబాద్: శుక్రవారం భోలక్‌పూర్ బడీ మసీద్ వద్ద ప్రార్థనలు ముగించుకొని బయటకు వచ్చిన ముస్లిం మైనార్టీలను ఎమ్మెల్యే ముఠా గోపాల్ కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు వై.శ్రీనివాస్ రావు, సబీల్ అహ్మద్, రాష్ట్ర నాయకులు షరీఫ్ ఉద్దీన్, రహీం, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు ఉమాకాంత్ పాల్గొన్నారు.

బీఎల్ఎఫ్ అభ్యర్థుల మూడో జాబితా విడుదల



బీఎల్ఎఫ్ అభ్యర్థులను ప్రకటిస్తున్న నల్లా సూర్యప్రకాష్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బీఎల్ఎఫ్) అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల మూడవ జాబితాను శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ డబ్బు, మద్యం పంచకుండా ఓట్లు అడిగే ధైర్యం బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఉందా అని ప్రశ్నించారు. సామాజిక తెలంగాణ బీఎల్ఎఫ్‌తోనే సాధ్యమని తెలిపారు. ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, బీఎల్ఎఫ్ కన్వీనర్ దండి వెంకట్, పల్లెపు ఉపేందర్‌రెడ్డి, పాండురంగాచారి, సిద్ధిరాములు, తుకారామ్‌నాయక్, కుంభం సుకన్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు 15 సీట్లు కేటాయించాలి

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో మున్నూరుకాపులకు 15 సీట్లు కేటాయించాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో అత్యధిక జనాభా గల మున్నూరుకాపులను గుర్తించి టికెట్లు కేటాయిస్తే అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నేతలు ఆల్లపాటి లక్ష్మీనారాయణ, తేళ్ల హరికృష్ణ, ఆకుల బాలకృష్ణ, బాశెట్టి నర్సింగ్‌రావు, తోట శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి కలిసి వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ కొండ దేవయ్య

బార్‌లో మందుబాబుల హల్‌చల్

చిక్కడపల్లి: ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని ఓ బార్‌లో గురువారం రాత్రి మందుబాబులు హల్‌చల్ చేశారు. వింటేజ్ బార్‌లో మద్యం తాగిన కొందరు గొడవకు దిగి సీసాలు విసిరేసినట్లు సమాచారం. దీంతో ఇద్దరికి గాయాలైనట్లు తెలిసింది. రాత్రి 10 గంటల ప్రాంతంలో బార్‌లోని మొదటి అంతస్తులో మద్యం సేవించిన కొందరు వ్యక్తులు గొడవకు దిగినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్నే చిక్కడపల్లి పోలీసులు బార్‌కు చేరుకుని గొడవ పడ్డవారిని అక్కడినుంచి పంపించివేశారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



ముంబయ్ ఎంపీ మనోజ్ కోటక్‌ను అభినందిస్తున్న డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని బీజేపీ నేత, ముంబయ్ ఎంపీ మనోజ్ కోటక్ పిలుపునిచ్చారు. శుక్రవారం బర్కత్‌పుర లోని బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజలను జాగృతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందని, అంబర్‌పేటలో బీజేపీ జండా మరోసారి ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, పార్టీ నేతలు శ్యామ్‌రావు, నందకిషోర్ యాదవ్, వనం రమేష్, కృష్ణాగౌడ్, సందీప్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన పార్టీలకే మద్దతు



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నీరడి భూపేష్ సాగర్

కాచిగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీని ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నీరడి భూపేష్ సాగర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన పార్టీలకే బీసీల మద్దతు ఉంటుందని తెలిపారు. బీసీలను విస్మరించిన పార్టీల అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా బీసీలు పనిచేస్తారని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వివిధ రాజకీయ పార్టీల ద్వారా గెలిచిన బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలందరూ జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి బహుజన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టి.రాజ్‌కుమార్, సి.రాజేందర్, జి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

సికింద్రాబాద్: సికింద్రాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. 220 పోలింగ్ బూత్‌లలో ఈవీఎం, వీవీపాట్‌ల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో వసతులు వినియోగించుకోవాల్సిన పద్ధతుల పట్ల అవగాహన కల్పించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సహాయక ప్రిసైడింగ్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. సికింద్రాబాద్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎస్.ఎల్లారెడ్డి, సికింద్రాబాద్ ఎన్నికల ప్రత్యేక అధికారి స్వర్ణలత సలహాలు సూచనలు చేశారు. ఈవీఎంలు అమర్చుకోవడం, సీల్ చేయడం, బ్యాటరీల ఏర్పాటు వంటి విషయాల పట్ల సందేహాలు నివృత్తి చేశారు. అనంతరం వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులతో ఓయూ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల అధికారులు సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఏర్పాట్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి వారి అభిప్రాయాలు స్వీకరించారు.

సత్తా చాటిన ఎన్‌సీసీ కేడేట్లు



ప్రతిభ కనబరిచిన వారిని అభినందిస్తున్న వి.ఎం. రెడ్డి

రసూల్‌పురా: ఎన్‌సీసీ కేడేట్లల్లో జాతీయ సమైక్యత భావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని కలిగించే లక్ష్యంగా జాతీయ స్థాయిలో సైనిక్ క్యాంప్‌లు నిర్వహిస్తామని ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమోడోర్ వి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్ర లోనావాలా ఐఎన్ఎస్ శివాజీలో అక్టోబర్ 14 నుంచి 25 వరకు నిర్వహించిన ఆల్ ఇండియా నౌ (నేవీ) సైనిక్ క్యాంప్–2023లో ప్రతిభ కనబరచిన ఏపీ, తెలంగాణ కేడేట్ల అభినందన కార్యక్రమం సికింద్రాబాద్ టీవోలీ థియేటర్ సమీపంలోని ఎన్‌సీసీ డైరెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఏపీ, తెలంగాణలోని 9 గ్రూపుల నుంచి 24 మంది బాలురు, 12 మంది బాలికల ఇంటర్ డైరెక్టరేట్ షూటింగ్, ఛాంపియన్ షిప్, హెల్త్ అండ్ హైజీన్ పోటీల్లో ట్రోఫీలను కైవసం చేసుకున్నారని బోట్ పుల్లింగ్, బోట్ రిగ్గింగ్, సీమాన్ షిప్, సేమాఫోర్, షిప్ మోడలింగ్, టెంట్ పిచింగ్, హెల్త్ అండ్ హైజిన్ వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. అనంతరం ప్రతిభ కనబరచిన కేడెట్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఏడు స్థానాల్లో న్యూడెమోక్రసీ పోటీ



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ న్యూ డెమాక్రసి ఎస్.వెంకటేశ్వర్‌రావు,ఆవునురి మధు

ముషీరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు సీపీఐఎంఎల్ న్యూ డెమాక్రసీ నాయకులు తెలిపారు. శుక్రవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెండు న్యూడెమోక్రసీ గ్రూప్‌లు సంయుక్తంగా తమ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు తెలిపాయి. న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర్‌రావు, కె.గోవర్ధన్, మరో న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రెటేరియట్ సభ్యులు ఆవునూరి మధు, ఝాన్సీ పాల్గొన్నారు.

అభ్యర్థులు వీరే...

ఇల్లెందు–మోకాళ్ల కృష్ణ, తినపాక–ఈసం కృష్ణ, మహబూబాబాద్–బట్టు బిన్నమ్మ, ములుగు–సమ్మక్క, నర్సంపేట–మోగిలి ప్రతాప్‌రెడ్డి, మంచిర్యాల–అందె మంగ, నిజాంబాద్ అర్బన్–మసాలకర్ శివకుమార్.

తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో 'అలయ్ బలయ్'



అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న వకుళాభరణం కృష్ణ మోహన్, సినీ నటుడు సుమన్

నల్లకుంట: అలయ్ బలయ్ వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. సమాజంలో సోదర భావం, ప్రేమ పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. తెలంగాణ బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ. మురళీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నల్లకుంట డివిజన్ పరిధిలోని రత్నానగర్ హనుమాన్ ఆలయం సమీపంలో 'అలయ్ బలయ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్, సినీ నటుడు సుమన్, మాజీ మంత్రి సి. కృష్ణా యాదవ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతం రావు, కార్పొరేటర్లు అమృత, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, కన్నె ఉమా రమేష్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.

బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజైసింహ

చిక్కడపల్లి: ముషీరాబాద్ నియోజవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలతో మురికి కూపంగా ఉండేదని.. ఇపుడు సుందరంగా తీర్చి దిద్దానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ముఠాగోపాల్ మాట్లాడుతూ.. ప్రజలు తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠాజైసింహ, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ పాల్గొన్నారు.